మేర సంఘం ఆధ్వర్యంలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలి

గజ్వేల్, ఫిబ్రవరి 28: అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవాన్ని గజ్వేల్ పట్టణంలో మేర సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మేర సంఘ కార్యాలయం వద్ద ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి పాల్గొని కేక్‌కట్ చేశారు. అంతకు ముందు అంగడిపేట హనుమాన్ దేవాలయం నుంచి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ దర్జీలను ప్రభుత్వం ఆదుకొని అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసి, ఉచితంగా కుట్టు మిషన్ల అందజేయాలన్నారు. కార్యక్రమంలో మేర సంఘం నాయకులు బిస్కిన్ బాబు, బాలరాజు, మల్లేశం, శ్రీనివాస్, కిషన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రైతులపై హింస తగ్గాలి

సిద్దిపేట కమాన్, ఫిబ్రవరి 28: వ్యవసాయ సంక్షోభం నేపథ్యంలో మహిళా రైతులపై వ్యవస్థీకృత హింస అనే అంశంపై మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లో సోపేకం, మకాం సంస్థలు సర్వే నిర్వహించి వివిధ అంశాలపై విస్తృతమైన అధ్యయనం చేశామని జాతీయ నాయకురాలు డాక్టర్ రుక్మిణిరావు తెలిపారు. సిద్దిపేట టీటీసీ భవనంలో బుధవారం మకాం సంస్థ ఆధ్వర్యంలో 200 మంది మహిళా రైతులతో సమావేశం నిర్వహించారు. ప్రముఖులతో ఇంటర్వ్యూలు, మహిళా రైతులతో గ్రూప్ సమావేశాలు జరిగాయని ఉమ్మడి మెదక్ జిల్లాల్లో ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ కుమార్, మకాం జాతీయ నాయకురాలు ఆశాలత, ఉషా సీతాలక్ష్మి, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు కొండల్‌రెడ్డి, వంగపల్లి పద్మ, సీసీసీ జిల్లా కో-ఆర్డినేటర్ అందె ప్రవీణ్, సఖి నిర్వాకురాలు స్వరూపారాణి, శ్వేత, సుజాత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ రుక్మిణీరావు

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

ముత్రాజ్‌పల్లి జంక్షన్ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

గజ్వేల్‌అర్బన్, ఫిబ్రవరి 28 : మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వంద శాతం నాణ్యతాప్రమాణాలు పాటించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని 20, 18,12 వార్డుల్లో నిర్వహిస్తున్న సీసీ రోడ్డు పనులు, ముత్రాజ్‌పల్లి జంక్షన్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ముత్రాజ్‌పల్లి జంక్షన్ నిర్మాణం పూర్తి కాగా, తుదిమెరుగులను పూర్తి చేయాలని కమిషనర్ నర్సయ్య ఏఈఈ కిష్టన్నకు సూచనలు చేశారు.

సజావుగా ఇంటర్ పరీక్ష

- పరీక్షాకేంద్రాలను సందర్శించిన సీపీ అనురాధ
- పరీక్షకు 10,328 మంది విద్యార్థులు హాజరు
- ప్రభుత్వ జూనియార్ కాలేజీ సెంటర్‌కు ఆలస్యంగా వచ్చిన ఇద్దరు విద్యార్థులను అనుమతించని అధికారులు



సిద్దిపేట బాలుర జూనియార్ కాలేజీలో హాల్‌టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

సిద్దిపేట, ఫిబ్రవరి 28 : ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా తొలిరోజు సజావుగా ఇంటర్ పరీక్ష జరిగాయి. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు సజావుగా జరిగాయి. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా తొలి రోజు 11,039 మంది విద్యార్థులు పరీక్షా రాయవలసి ఉం డగా, 10,328 మంది విద్యార్థులు హాజరయ్యారు. సిద్దిపేట పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా పరీక్ష కేంద్రానికి 10 నిమిషాలు ఆలస్యంగా రావడంతో అధికారులు లోపలికి అనుమతించలేదు. దీంతో విద్యార్థులు నిరాశగా వెనుదిరిగారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎ లాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. జనరల్ ఇంటర్ చదువుతున్న విద్యార్థులు 8,864 మందికి గానూ 8,419 మంది హాజరుకాగా, 445 మంది గైర్హజరయ్యారు. జనరల్ ఇంటర్ విద్యార్థులు 95 శాతం హాజరయ్యారు. ఇంటర్ ఒకేషనల్ 2,127 విద్యార్థులకు 1,909 మంది విద్యార్థులు హాజరయ్యారు. 711 మంది విద్యార్థులు గైర్హజరయ్యారు. మొత్తంగా తొలి రోజు 94 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని బాలికల జూనియర్ కాలేజీ, ప్రగతి ఒకేషనల్ కాలేజీ, న్యూనరేషన్ జూనియర్ కాలేజీ ,టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ కాలేజీ ఎన్‌సాన్‌పల్లి సెంటర్లను ఇంటర్ విద్యాధికారి సూర్య ప్రకాశ్ సందర్శించారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సిద్దిపేట పట్టణంలో పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి మానిటర్ చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 500 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలో ఉంది.

సిద్దిపేటలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

కేంద్రానికి పరుగులు పెడుతూ..

గజ్వేల్: పర్యవేక్షిస్తున్న ఏసీపీ బాలాజీ

గంజాయి రహిత గ్రామంగా మార్చుదాం

వర్గల్, ఫిబ్రవరి 28 : యువతను సన్మార్గంలో నడిపేందుకు నెంటూర్‌ను గంజాయి రహిత గ్రామంగా మార్చేందుకు గ్రామస్తులంతా కృషిచేయాలని బేగంపేట ఎస్సై రవి కాంత్‌రావు అన్నారు. బుధవారం వర్గల్ మండలం నెంటూర్‌లో తహసీల్దార్ హరికిరణ్ అధ్యక్షతన సివిల్‌రైట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మంచి సమాజం నిర్మించాలంటే గ్రామ యువతపైనే ఆధారపడి ఉంటుందని యువతే దేశానికి పట్టుకొమ్మలని తెలిపారు. సత్ప్రవర్తన , క్రమశిక్షణ, చదువులోపట్టున్న యువత ఏరంగంలోనైనా రాణిస్తారని తెలిపారు. నెంటూర్‌ను గంజాయి, గుట్కా, మద్యం, ఇతర దురలవట్లకు దూ రంగా ఉండాలని యువతను కోరారు. బాల్యవివాహాలు, సైబర్ నేరాలపట్ల గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగారెడ్డి, ఆర్.ఐ నాగరాజుగౌడ్, పంచాయతీ కార్యదర్శి కిరణ్మయి, ఎంపీటీసీ శ్యామలసాదుల్లాగౌడ్, మాజీ ఎంపీటీసీ జయరాములుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొండల్‌గౌడ్, నాయకులు మహేబూబ్, పాష, స్వామిచరణ్, రేషన్ డీలర్లు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదును త్వరగా పూర్తిచేయాలి

బెజ్జంకి, ఫిబ్రవరి 28: వ్యవసాయ పంటల నమోదును వ్యవసాయశాఖ అధికారులు వేగంగా పూర్తిచేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివప్రసాద్ ఆదేశించారు. మండలంలోని పోతారంలో నిర్వహిస్తున్న పంటల నమోదు కార్యక్రమాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. వరి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు. ఆయన వెంట ఏవో సంతోష్ కుమార్, ఏఈవోలు ఉన్నారు.

నేడు 'సహకార' భవనం ప్రారంభం

హాజరుకానున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్, ఫిబ్రవరి 28 : ఎన్నో ఏండ్ల నుంచి అద్దె భవనంలో కొనసాగిన దౌల్తాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎట్టకేలకు సొంత భవనానికి నోచుకోనున్నది. సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించి సొసైటీ భవన నిర్మాణానికి కృషి చేశారు. ఉమ్మడి దౌల్తాబాద్, రాయపోల్ మండలాలకు ఒకే సొసైటీ గత 2005 నుంచి ఇప్పటి వరకు ఇరుకైన అద్దె గదిలోనే కొనసాగించారు. రాయపోల్, రామారం, వడ్డేపల్లి, దౌల్తాబాద్ సొసైటీలను కలిపి రెండు మండలాలకు ఒకే సొసైటీని ఏర్పాటు చేశారు. రూ. 50 లక్షల నుంచి ప్రారంభమైన లావాదేవీలు నేడు రూ.12 కోట్ల వరకు పెరిగింది. నాబార్డు సాయంతో రూ. 30 లక్షలు ఖర్చుచేసి అత్యాధునిక భవనంతో పాటు సమావేశ మందిరం, చైర్మన్ గదితో పాటు కంప్యూటర్ గది తదితర వాటిని నూతన భవనంలో ఏర్పాటు చేశారు. ఎన్నో ఏండ్లుగా అద్దె భవనంలో కొనసాగిన ఉమ్మడి మండల సొసైటీకి పక్కాభవనం నిర్మించడంతో రెండు మండలాల ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కరం లభించింది.

అందరి సహకారంతో సొసైటీ అభివృద్ధి
-చైర్మన్ అన్నారెడ్డి వెంకట్‌రెడ్డి

దౌల్తాబాద్ ప్రాథమిక సహకార సంఘం భవనం అందరి సహకారంతో అభివృద్ధి చెందింది. దౌల్తాబాద్,రాయపోల్ మండలాల్లోని ఆయా గ్రామాల ప్రజలకు నూతన భవనం ఏర్పాటు కావడంతో ఇబ్బందులు పూర్తిగా తొలిగిపోయాయి. రూ. 50 లక్షలతో ఉన్న సొసైటీ టర్నోవర్‌ను రూ.12 కోట్ల వరకు పెంచాం. తాను రెండు పర్యాయాలు ఉమ్మడి మండల సొసైటీ చైర్మన్‌గా ఉన్నప్పటికీ ప్రతి సభ్యుడికి రుణాలు ఇప్పించాం. దౌల్తాబాద్‌లో నాబార్డు సాయంతో రూ. 30 లక్షలతో నూతన భవనం నిర్మించడంతో తనకు ఎంతో సంతోషం కలిగిస్తున్నది. కార్యక్రమానికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, డీసీబీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు.

పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం ప్రారంభం

బెజ్జంకిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

బెజ్జంకి, ఫిబ్రవరి 28 : రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు దృష్ట్యా రైతులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని, వరి పంటతో నీరు ఎక్కువగా వినియోగంతో నీటి కొరతతో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ని ఆయన సందర్శించి సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొన్నారు. గతంలో నిర్వహించిన క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ధ్రువ పత్రాలు అందజేశారు. లక్ష్మీపూర్‌లో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జడ్పీటీసీ కనగండ్ల కవిత, సింగిల్ విండో చైర్మన్ తన్నీరు శరత్ రావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటయ్య, ఏవో సంతోశ్, వైస్ చైర్మన్ రమేశ్, ఆలయ కమిటీ చైర్మన్ ముక్కీస రమేశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హర్జిత్‌కౌర్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు పరామర్శ

చేర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి తల్లి పీర్లపల్లి లక్ష్మి మృతి చెందడంతో బుధవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చైర్‌పర్సన్‌తో పాటు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్ పచ్చి మడ్ల సతీశ్ సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు. – చేర్యాల, ఫిబ్రవరి 28

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బెజ్జంకి, ఫిబ్రవరి 28 : మండలంలోని ముత్తన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ కనగండ్ల రాజేశం తండ్రి శింగరయ్య ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బుధవారం పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, తిరుపతి, రాజు, శ్రీనివాస్, అంజయ్య ఉన్నారు.

తహసీల్దార్ బదిలీపై సస్పెన్షన్

చేర్యాల, ఫిబ్రవరి 28 : చేర్యాల మండల తహసీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్ బదిలీ చేస్తూ సంబంధిత శాఖ అధికారులు రెండు రోజుల కింద ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన జోగినిపల్లి రాజేశ్వర్‌రావు జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ కావడంతో కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా రెబ్బన్ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సమీర్‌ఖాన్ చేర్యాలకు బదిలీపై వచ్చి ఈ నెల 19న బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరిన 10 రోజుల్లో తహసీల్దార్‌ను బదిలీ చేస్తున్నట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇవ్వడం పై మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ బదిలీ అయినప్పటికీ ఆయన స్థానంలో మరో అధికారిని సంబంధిత శాఖ అధికారులు నియమించ లేదు.

వన్‌టౌన్ సీఐ బదిలీ

సిద్దిపేట, ఫిబ్రవరి 28 : సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని సిద్దిపేట వన్‌టౌన్ సీఐగా పనిచేస్తున్న వై.కృష్ణారెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తాట లక్ష్మణ్‌బాబు నూతన సీఐగా వచ్చారు. కృష్ణారెడ్డిని రామగుండం టాస్క్‌ఫోర్స్ సీఐగా బదిలీ చేశారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జాతీయ సైన్స్ డేను పురస్కరించుకొని బుధవారం జిల్లాలోని పలు పాఠశాలల్లో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సైన్స్ ఎగ్జిబిట్లను జిల్లా అధికారులు పరిశీలించి అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు దోహదపడతాయన్నారు. మిరుదొడ్డి మోడల్ స్కూల్, కళాశాలలో సైన్స్‌డేను జిల్లా సైన్స్ అధికారి కల్లెపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. హుస్నాబాద్ పట్టణంతో పాటు పలు గ్రామాల్లోని పాఠశాలల్లో నిర్వహించిన సైన్స్‌డే వేడుకల్లో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, ఫిబ్రవరి 28

ములుగు: విద్యార్థుల ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న ఎంఈవో ఉదయ భాస్కర్‌రెడ్డి

మిరుదొడ్డిలో జ్యోతి వెలిగిస్తున్న జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్



హుస్నాబాద్: శాస్త్రవేత్తల ఫొటోలను ఆవిష్కరిస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

'బండి' దిగజారుడు మాటలు మానుకోవాలి

మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

హుస్నాబాద్, ఫిబ్రవరి 28: కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ దిగజారుడు మాటలు మానుకోవాలని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో-ఆర్డినేటర్ మేకల వీరన్నయాదవ్ అన్నారు. ప్రజాహిత యాత్రలో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టుక గురించి మాట్లాడి మాతృమూర్తులను తీవ్రంగా అవమానించారన్నారు. ఇంత నీచంగా మాట్లాడితే రానున్న రోజుల్లో ప్రజలు బీజేపీని, బండి సంజయ్‌ను తరిమికొడతారన్నారు. నాయకులు గడిపె మల్లేశ్, పెరుమాండ్ల నర్సాగౌడ్, ముక్కెర సంపత్, నాంపల్లి సమ్మయ్య, లక్ష్మణ్, మల్లారెడ్డి, సంజీవరెడ్డి, ఎల్లయ్య, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

భూపంపిణీలో అవకాశం కల్పించాలి

బెజ్జంకి తహసీల్ కార్యాలయ ఆవరణలో దీక్ష చేస్తున్న గూడెం గ్రామస్తులు

బెజ్జంకి, ఫిబ్రవరి 28: మండలంలోని గూడెం గ్రామానికి చెందిన పలువురు దళితులు బుధవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేశారు. గత ప్రభుత్వ హయాంలో దళితులకు మూడెకరాల భూ పంపిణీలో తమకు భూ కేటాయింపు జరగలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. దానికి సంబంధించిన జాబితాను పునఃపరిశీలించి మరోమారు అర్హులను గుర్తించి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

బీజేపీ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి రాజీనామా

కొమురవెల్లి, ఫిబ్రవరి 28: బీజేపీ మండలాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం దండ్యాల వెంకట్‌రెడ్డి తెలిపారు. తనకు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. ఇటీవల కొమురవెల్లి పాత కమాన్ వద్ద కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా రైల్వేస్టేషన్ నిర్మాణ పూజా కార్యక్రమానికి సైతం వెంకట్‌రెడ్డి హాజరుకాలేదు. మార్చి 1న మండల కేంద్రంలో నిర్వహించే విజయ సంకల్పయాత్రలో కేంద్ర మంత్రి నారాయణ స్వామి, భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ పాల్గొనడానికి రెండు రోజుల ముందు వెంకట్‌రెడ్డి రాజీనామాతో పార్టీలో ముసలం నెలకొంది.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 28 : ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మౌలానా బుధవారం ప్రకటనలో తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పెండింగ్ బకాయిలు చెల్లించుటకు రూ. 281 కోట్ల చెక్కును అందజేసినా, నేటి వరకు కార్మికులకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకొని రెండు వేతన సవరణలపై చర్యలు చేపట్టాలని కోరారు.

ముందు అభివృద్ధిపై దృష్టి సారించండి

మాట్లాడుతున్న మల్లికార్జున్‌రెడ్డి

హుస్నాబాద్, ఫిబ్రవరి 28: రాజకీయ ప్రయోజనం కోసమే కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఒకరిపై ఒకరు వ్యాఖ్యలు చేసుకుంటూ డ్రామాలు సృష్టిస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు అయిలేని మల్లికార్జున్‌రెడ్డి విమర్శించారు. బుధవారం హుస్నాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీలుగా బండి, పొన్నం హుస్నాబాద్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొని ప్రజల్లో సానుభూతిని పొంది ఓట్లు దండుకునే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పదవి పొందిన పొన్నం కూడా ఇప్పటి వరకు హుస్నాబాద్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఇదిచేస్తాం..అది చేస్తాం అంటూ కాలయాపన చేయడం తప్ప నిధులు తెచ్చింది లేదు.. పనులు చేసింది లేదన్నారు. ఇకనైనా నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల డ్రామాల్లో భాగంగా బండి, పొన్నం ఆడుతున్న డ్రామాలకు తెరలేపి హుస్నాబాద్ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేయాలో ఆలోచించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ ప్రాంత ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బుర్ర శ్రీనివాస్, అయిలేని గాల్‌రెడ్డి, పాకాల శ్యాంసుందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 28: మండలంలోని పొట్లపల్లిలో రూ. 10 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను బుధవారం ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ దేవసాని నిర్మల, సింగిల్ విండో అధ్యక్షుడు బొలిశెట్టి శివయ్య, నాయకులు కేడం లింగమూర్తి, చిత్తారి రవీందర్, బంక చందు, కర్ర రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు రాజు, పున్న సదిలావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

బియ్యం ఓకే.. మరి కార్డులేవి?

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి28: కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారాల మీద పెడుతున్న శ్రద్ధ ప్రజలకు సేవలు అందించడంలో చూపడం లేదని పలువురు మండిపడుతున్నారు. ఉమ్మడి మద్దూరు మండలంలోని రేషన్ షాపుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన బ్యానర్లను సివిల్ సప్లై అధికారులు ఏర్పాటు చేశారు. 'వన్ నేషన్-వన్ రేషన్' కార్డు పథకంలో భాగంగా దేశంలోని ఏ రేషన్ షాపులోనైనా వచ్చే ఐదేండ్లు ప్రతి నెలా ఉచితంగా బియ్యాన్ని అందించనున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ బ్యానర్లలో పేర్కొన్నాయి. కాగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం కోసం రేషన్ షాపులను వాడుకుంటున్నాయని, ప్రచారంపై ఉన్న ధ్యాస రేషన్ కార్డుల జారీపై ఎందుకు లేదని ప్రశ్నిస్తున్నారు. ఓ వైపు అన్ని ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులను ప్రామాణికం చేసి, కొత్త రేషన్‌కార్డులను మాత్రం అందించకపోవడం శోచనీయమని ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మద్దూరు రేషన్ షాపులో ఏర్పాటు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బ్యానర్లు

వైద్య శిబిరానికి స్పందన

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 28 : ఆరోగ్యమే మహాభాగ్యం..ఆరోగ్యంగా ఉంటేనే అన్ని పనులను చేయగలుగుతామని సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురామ్ అన్నారు. సిద్దిపేట కోర్టు ఆవరణలో బుధవారం న్యాయసేవాధికార సంస్థ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లోహిత్ సాయి దవాఖాన వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని న్యాయమూర్తి రఘురామ్ ప్రారంభించి మాట్లాడుతూ అందరూ ఆరోగ్య పరిరక్షణకు ఆహార నియామాలను పాటిస్తూ వ్యాయామం చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్జిలు స్వాతి రెడ్డి, చందన, శ్రావణి యాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

బెజ్జంకి, ఫిబ్రవరి 28: టీఎంకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఎస్సై కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. అనంతరం గాగిల్లాపూర్‌లోని అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కో-ఆప్షన్ సభ్యుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, రాజిరెడ్డి, శేఖర్‌బాబు, నిర్వాహకులు తిరుపతి, మధుకర్, కార్తిక్ ఉన్నారు.

అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 28 : ఉమ్మడి మద్దూరు మండలంలోని వాగుల్లో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు మద్దూరు ఎస్సై షేక్ యూనూస్ ఆహ్మద్ అన్నారు. బుధవారం ధూళిమిట్ట మండలంలోని జాలపల్లి వాగులో నుంచి ఇసుకను తరలించేందుకు వీలుగా కొంత మంది తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డును పోలీసులు, రెవెన్యూ అధికారులు తొలిగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాగులో నుంచి అక్రమంగా ఇ